మాత్సర్యములలో కామమే మొదటిది. వీటిని జయించినవాడే ఋషి యనబడును. ఈమెయింత అర్ధరాత్రమున నాయందలి యనురాగమున చేతనేకదా తన ప్రాణమునకు ఆశవీడుకొని ఒంటరిగా నావలనకదా తృప్తినొందుటకై వచ్చినది. ఈమె సాహసము ఎంతయు ప్రశంసనీయమైనది." అని నిమరబోయెను.

---

# అనుమానం.

పి. ఎ. నరశింహం.

"ఛా వెధవ్వర్షం టెన్నిస్ చెడగొట్టింది. ఇవ్వాళ యెంతో Enthusiasm తో వచ్చా రామారావు నోడించాలని Nature కూడా వాడికి For గానే వుంది." అని విచారిస్తూ ఇంటిదారిపట్టేడు మనోహరం కమల జ్యోతిషాన్ని లోపల మెచ్చుకుంటూ. కమల "ఇవాళ మీరు టెన్నిస్ సాంతంగా ఆడకుండా వచ్చేస్తారు చూడండి" అంది. నిజంగా అలాగే జరిగింది.

ఇంట్లోకి వెళ్ళేడు.

మనోహర్. Atomosphere కానై తేమనోహరంగా లేదు, రోజూలా పాండవ శిబిరానికొచ్చిన అర్జునిడిలాగున కంగారుపడ్డాడు. రోజూ "ఎవరిదీ గెలుపివాళ" అని కిల కిల నవ్వుతూ అడిగేది కమల గుమ్మంలో వుండగానే. ఇవాళ చక్రం తిరిగింది. పడకగది ప్రవేశించేడు. మంచమీద కమలపడుక్కుని ఉంది. నిద్రలా కనపడ్లేదు. అంతా Presentious గా కనపడింది. నాంది ప్రారంభించేడు.

"Dear కమలం"

"Your Majesfy"

"Your Royal Highness"

ఎన్నో యిలాపిల్చేడు. లాభంలేక పోయింది. దగ్గరగా వెళ్ళి తనచేత్తో మృదుబాహువులను తడిమేడు. సర్పినతోక తొక్కిన తాచులాలేచింది కమల.

"don't touch me".

"దొరలు తెలుగులో సెలవియ్యండి".

"మేఁ కాదు మీకు దొరలు వేషే వున్నారు. మీకు దొరలూ దొర—

"కానీ"

"కానీ దానికేంవుంది. మగళ్ళని ఎన్నడూ నమ్మకూడదు".

"ఏమగాళ్ళని నమ్మేవు. వాళ్ళు నీకేం హాని చేసేరు. చెప్పు కబడ్దార్ వాళ్ళడొక్క చీరేస్తా"

"ఆ, చీరుకోవాల్పిందే".

"నన్నే, నన్నే".

"మిమ్మల్నే, ఇంకెందుకు లెండి గత జల సేతుబంధనం" అంటూ మూతిముడుచుకుని మనోహరం వేపు వీపు తిప్పుకు కూర్చుంది కమల.

"కొంపతీసి నువ్వు నన్ను divorce చెయ్యకేం" అన్నాడు. ఎడంచెయ్యితో కౌగలించుకొని

కుడిచేత్తో గడ్డాన్ని పట్టుకుని మనోహారం చెయ్యి విదిలించుకుని దూరంగా ఉన్న కుర్చీని అనుకుని నిల్చుంది కోరచూపులుతో మనోహారాన్ని చూస్తూ.

మండుతున్న అగ్నిలో నెయ్యిపోసేడు. మనోహారం "Your Predictiou Came to be true" అంటూ.

క్రోధాస్త్రం ఏం పనిచెయ్యలేదు. మనోహారునిమీద ఏడుపులంకించుకుంది కమల ఇది స్త్రీలపాలిటి కామధేనువు. వారికిత్రివు ముఖ్యంగా భర్తేఅయితే ఏడుపు బ్రహ్మాస్త్రం.

మనోహారం లొంగిపోయేడు. ఏదో బలవత్తర కారణం ఉండాలనుకున్నాడు. వేళాకోళానికిది సమయం కాదని రెండుచేతులూ పట్టుకుని "నా వాతప్పేదో చెప్పు, నీయిష్టం వచ్చిన దండన విధించు. ఎందుకీ రాద్ధాంతం" అన్నాడు. మనోహారం బతిమాలుకున్నాడు. చేతిరుమాల్తో కళ్ళనీళ్లుతుడుస్తూ సేవచేస్తున్నాడు.

కంఠం సవరించుకుంటూ "మీమీ ...సంగతి బోధపడింది" అంది.

"ఏమిటో చెప్పవూ" అన్నాడు. జాలిగా.

"దానికి శిక్ష మీరు ముందర విధించుకుంటే గాని చెప్పను".

"సిచిత్తం వచ్చిన శిక్ష".

లోపలికెళ్ళి ఓకవరు తోప్రత్యక్ష మయింది.

అప్పుడు మనోహారానికి పట్టరానంత నవ్వొచ్చింది ఇదంతా comedy of ervors అనుకున్నాడు.

"మీకు ఈవుత్తరం రాసిందెవరు"

"ఒక friend"

"మీక్లాసుమేటయుంటుంది"

"ఉంటాడను"

"ఎలాగవటం. పేరునుబట్టి చూస్తే ఆడపిల్ల వేసలా వుంది"

"ఓయిదా కారణం ఈహాశావిడికంతా. అతగాడిపేరు కమలాకరుడు. మాయిద్దరికీ ప్రాణస్నేహం. వుత్తరాల్లో కమలం అని పెడతాడు సంతకం"

"నాకింకా డౌటుగానే వుందండీ" మనోహారం గదిలోకెళ్ళి పెద్దకట్ట తీసుకొచ్చి ముందర పారేసేడు చూసుకోమంటూ ప్రతీవుత్తరంలోనూ అలాగేవుంది.

యింతలో జట్కా ఆగింది మనోహారం యింటిముందర మనోహారం ఎదురుగా వెళ్ళి "hollow kamalam" అని shake-hand యిచ్చేడు.

ఉత్తరాల్లో కమలం యితడే అనుకుని భర్తనిఅనవసరంగా అనుమానించి నందుకు నొచ్చుకుంది.

అప్పటినుంచి నేటివాకా అనుమానపిశాచం మళ్ళీ ఆవహించలేదు కమలని.